తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్



బుధవారం

30 సెప్టెంబర్ 2026

Follow :


## అరగంట ఆలస్యం.. 9 మందికి బెయిల్!

**కృష్ణజింకను వేటాడి చంపిన కేసులో అనూహ్య పరిణామం**

**కస్టడీకి తీసుకున్న 24 గంటల్లోపు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలి**

**"కత్రి వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్" కేసులో సుప్రీంకోర్టు తీర్పును ప్రస్తావించిన న్యాయవాదులు**




మెయిన్‌లో..


# మూఢనమ్మకంతో మహిళపై దాడి

**పోలీసులు అదుపులో 14 మంది నిందితులు ● ముగ్గురిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

రంగారెడ్డి, సెప్టెంబర్ 29 (జనంసాక్షి)

మూఢనమ్మకం ఓ మహిళపై దాడికి దారితీసిన ఘటన మంచాల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బ్లాక్ మ్యాజిక్ చేస్తోందనే అనుమానంతో ఓ మహిళను ఇంటి నుంచి బలవంతంగా బయటకు లాగి, గ్రామంలోని పోచమ్మ దేవాలయం సమీపంలోని వేపచెట్టుకు కట్టి దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు మొత్తం 14 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారు రిమాండ్ తరలించారు. ఈ మేరకు మంచాల పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఘటనకు సంబంధించిన వివరాలను ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు వెల్లడించారు. సెప్టెంబర్ 23న పల్లాటి పోచయ్య, వెంకటమ్మ ఇంట్లో ఉండగా కొంతమంది వ్యక్తులు గుంపుగా ఇంట్లోకి ఇంట్లోకి చొరబడి, వారిని బయటకు తీసుకువచ్చి పోచమ్మ దేవాలయం సమీపంలోని వేపచెట్టుకు కట్టి కర్రలు, చేతులతో దాడి చేశారు. ఈ దాడిలో వెంకటమ్మ ఎడమ చేయి, ఎడమ కాలుకు గాయాలయ్యాయి.



తల్లిదండ్రులపై దాడి జరుగుతున్న విషయం తెలుసుకున్న ఫిర్యాదుదారుడు అక్కడికి చేరుకుని ఎందుకు కొడుతున్నారని ప్రశ్నించగా, అతనిపైనా దాడి చేశారు. అనంతరం అతను కారులో వెళ్లేందుకు ప్రయత్నించగా కారుపై కర్రలు, రాళ్లతో దాడి చేసి వెనుక అద్దాన్ని ధ్వంసం చేశారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన కుటుంబ సభ్యులపైనా దాడి చేశారు. ఘటనపై ఫిర్యాదు అందుకున్న మంచాల పోలీసులు కేసు నం.250/2026 నమోదు చేసి దర్యాప్తు చేశారు. దర్యాప్తులో భాగంగా బాధితులు, ఫిర్యాదుదారుడు, ఇతర సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేశారు. ఘటనకు సంబంధించిన వీడియోలు ఉన్న పెన్‌డ్రైవ్‌ను కూడా ఫిర్యాదుదారుడు పోలీసులకు అందజేసినట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 24న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితురాలిని చెట్టుకు కట్టేందుకు ఉపయోగించినట్లు భావిస్తున్న సుమారు 10 మీటర్ల పొడవైన తెలుపు రంగు డెకరేషన్ క్లాత్‌ను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో సేకరించిన సాక్ష్యాల ఆధారంగా బాధితురాలిపై దాడి చేయడంలో ప్రాణహాని కలిగించే ఉద్దేశం ఉన్నట్లు తేలడంతో బీఎన్ఎస్ సెక్షన్ 109ను కూడా చేర్చినట్లు పోలీసులు తెలిపారు. దాడి చేసిన 14 మందిని ఈనెల 29న నోముల గ్రామంలో అదుపులోకి తీసుకున్నారు. నల్ల రంజిత్‌కుమార్, పల్లటి నరసింహ, పల్లటి హర్షవర్ధన్ అలియాస్ లక్కీ, పల్లటి మల్లేశ్, పల్లటి మహేందర్, పల్లటి ప్రశాంత్, నల్ల మైసయ్య, నల్ల శివకుమార్, పల్లటి లక్ష్మమ్మ, పల్లటి అనురాధ, పల్లటి జంగమ్మ, పల్లటి హంసమ్మ, పాండి సుమలత, ఎర్ర పకీరాను నిందితులుగా పోలీసులు పేర్కొన్నారు.

## విధుల్లో ఉన్న పోలీసులతో దురుసు ప్రవర్తన

### వ్యక్తికి 10 రోజుల జైలు

**పంజాగుట్ట/అమర్పేట్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** వినాయక నిమజ్జనం సందర్భంగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తికి కోర్టు 10 రోజుల జైలు శిక్ష విధించింది. విధుల్లో ఉన్న పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. వివరాల్లోకి వెళితే.. ఎల్లారెడ్డిగూడ, పంజాగుట్టకు చెందిన డి. శ్రావణ్ కుమార్ (31), తండ్రి దివంగత సమ్మయ్య, వినాయక నిమజ్జనం సందర్భంగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో దురుసుగా ప్రవర్తించాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, న్యాయస్థానంలో సాక్ష్యాధారాలు సమర్పించారు. కేసును విచారించిన గౌరవ 10వ కోర్టు స్పెషల్ మెజిస్ట్రేట్ నిందితుడికి 10 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. వినాయక నిమజ్జనం వంటి ప్రధాన కార్యక్రమాల సందర్భంగా పోలీసు సిబ్బంది సుమారు 15 రోజుల పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహిస్తుంటారని ఈ సందర్భంగా కోర్టు పేర్కొంది. విధుల్లో ఉన్న పోలీసులతో దురుసుగా, అనుచితంగా ప్రవర్తించడం సముచితం కాదని స్పష్టం చేసింది. ప్రజల భద్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసు సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పంజాగుట్ట పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పరిగిలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

పరిగి సెప్టెంబర్ 29( జనం సాక్షి)

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ ప్రయాణంలో పట్టణంలోని పరిగి మహాత్మా జ్యోతిబా పూలే బీసీ హాస్టల్‌ను, ప్రభుత్వ ఆసుపత్రి, ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని వంటశాలను పరిశీలించి, వంట సామగ్రి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, ప్రతిరోజూ అమలు చేస్తున్న మెనూ వివరాలను పరిశీలించారు. మెనూ బోర్డును తనిఖీ చేసి, నిర్ణీత మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను సూచించారు. బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి మాధవరెడ్డిని హాస్టల్‌కు సంబంధించిన నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో సుమారు 450 మంది విద్యార్థులు ఉన్నట్లు ప్రిన్సిపల్ కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్, ఇతర రికార్డులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. విద్యార్థులకు డ్రెస్సులు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. వారి చదువు, విద్యా ప్రగతి గురించి ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల స్టడీ మెటీరియల్‌ను పరిశీలించి, వారిని పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు క్రమం తప్పకుండా చదువుకునేలా ప్రోత్సహించాలని, పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. హాస్టల్‌లోని లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, విద్యార్థుల విశ్రాంతి గదులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం. పరిగి మున్సిపల్ లో ఎస్ ఐఆర్ ఓటరు సవరణ నోటీసులపై జిల్లా కలెక్టర్ పరిశీలించారు. హనుమాన్ మందిరం సమీపంలోని పీఎస్ నంబర్లు 210, 211, 212, 213 ఎస్ఐఆర్ సమగ్ర ఓటరు సవరణకు సంబంధించిన నోటీసుల జారీ ప్రక్రియను బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత బీఎల్ఓలను నోటీసుల జారీ, పెండింగ్‌లో ఉన్న నోటీసులు, ఓటర్లకు నోటీసులు అందించిన తీరుపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.అక్కడే ఉన్న ఇంటి వద్దకు వెళ్లి నోటీసులు జారీ చేసిన ఇళ్లను పరిశీలించి, ఇంటి యజమానులను నోటీసులకు సంబంధించిన వివరాలను అడిగి



తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు జారీ చేసే నోటీసులను సక్రమంగా అందజేసి, సంబంధిత వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బీఎల్ఓలకు సూచించారు. తదనంతరం నిర్మాణంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వాటర్ ట్యాంక్‌ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణ నాణ్యత, పనుల స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నిర్మాణ పనులకు సంబంధించిన మిగతా వివరాలను మున్సిపల్ కమిషనర్ మల్లేశంను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాంక్‌ల నిర్మాణ పనులను నిర్ణీత ప్రమాణాలతో, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపల్ పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ల్యాబ్, ఎక్స్‌రే రూమ్‌లను పరిశీలించి, వాటి వినియోగం, అందుతున్న సేవల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు వినియోగించే మందులను పరిశీలించి, మందుల నిల్వలు, స్టాక్ వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రక్త పరీక్ష కేంద్రం, బ్లడ్ బ్యాంక్ స్టోర్ రూమ్, మందుల నిల్వ గది, ఆపరేషన్ థియేటర్, ఎమర్జెన్సీ విభాగం, ఐసీయూలను పరిశీలించారు. ఆసుపత్రిలోని మహిళలు, పురుషుల వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే రోగులకు వండుతున్న ఆహార పదార్థాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రోగులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని, ఆసుపత్రిలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని జిల్లాకలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి మాధవరెడ్డి, ఆర్డీవో వాసు చంద్ర, ప్రిన్సిపల్ సౌజన్య, మున్సిపల్ కమిషనర్ మల్లేశం, తహసిల్దార్ వెంకటేశ్వరి, ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ రాజశేఖర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## దేవాలయంలో అక్రమ నిర్మాణాలపై అధికారుల పరిశీలన

**రాజేంద్రనగర్, సెప్టెంబర్29(జనంసాక్షి) :** చింతల్‌మెట్ ఉప్పరపల్లిలోని శ్రీ హస్తాల వీరన్న దేవాలయంలో జరుగుతున్న అక్రమ నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతూ సోమవారం ఎంఆర్‌ఓ రాజేంద్రనగర్, అత్తాపూర్ పోలీసులు, ఎండోమెంట్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఎంఆర్‌ఓ రాములు, సీఐ సీతయ్య, హైడ్రా సీఐ సైదులు, ఎండోమెంట్ ఈఓ రామదాదేవి తదితరులు దేవాలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వై. శ్రీధర్, బొక్కా బాల్‌రెడ్డి, ఎస్. విఠల్, వెంకట్‌రెడ్డి, విక్రమ్‌చారి, శ్రీను, స్థానిక నాయకులు నర్సింగ్‌యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూసెన్స్ చేస్తే.. స్వచ్ఛభారత్ శిక్ష!

### మేడిపల్లిలో ముగ్గురు యువకులకు కోర్టు వినూత్న పనిష్మెంట్

### గంటపాటు పరిసరాల పరిశుభ్రత పనులు చేయాలని ఆదేశం



**బోడుప్పల్-జనంసాక్షి :** న్యూసెన్స్‌కు పాల్పడిన ముగ్గురు యువకులకు కోర్టు వినూత్న శిక్ష విధించింది. మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో న్యూసెన్స్ చేసిన ముగ్గురిపై పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా.. గంటపాటు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనాలని న్యాయమూర్తి ఆదేశించారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 24న బి.వంశీ (20), వి.అరవింద్ (21), 27న ఐ.శ్రీయన్ష్ (20) న్యూసెన్స్‌కు పాల్పడినట్లు తెలిపారు. దీంతో వారిపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం ముగ్గురూ గంటపాటు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేయాలని న్యాయమూర్తి ఆదేశించినట్లు మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా న్యూసెన్స్‌కు పాల్పడితే కఠిన చర్యలుతప్పవని మేడిపల్లి సీఐ జలంధర్ రెడ్డి తెలిపారు.

## భవనమ్మ తండాలో సోలార్ లైట్ ఏర్పాటు



**కొడంగల్, సెప్టెంబర్ 29 (జనం సాక్షి):** కొడంగల్ మండలం భవనమ్మ తండాలో గ్రామ సర్పంచ్ బానోత్ లక్ష్మీబాయి రవినాయక్ ఆధ్వర్యంలో సోలార్ లైట్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తండాలో రాత్రివేళ గ్రామ ప్రజలకు వెలుతురు సౌకర్యం కల్పించేందుకు సోలార్ లైట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లైట్ ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తండా నాయకులు పాల్గొన్నారు.

# సిఎంసి పరిధి సమస్యలకు వినూత్న పరిష్కారాలకోసం టి-వర్క్స్‌తో సిఎంసి అవగాహన



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (జనంసాక్షి) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(సిఎంసి) కమిషనర్ మంగళవారం టి-వర్క్స్‌ను సందర్శించి కార్పొరేషన్ పరిధి సమస్యలకు సాంకేతిక ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేసేందుకు రూపొందిస్తున్న వినూత్న ప్రాజెక్టులు, ప్రోటోటైపులు మరియు స్టార్టప్ కార్యక్రమాలను ఇతర అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ముగ్గురు జోనల్ కమిషనర్లు, అదనపు కమిషనర్ (హెల్త్ అండ్ శానిటేషన్), చీఫ్ ఇంజనీర్ మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. పట్టణ మరియు మున్సిపల్ సమస్యలకు వినూత్న, సాంకేతిక ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేయడం, ప్రోటోటైపింగ్‌లో సహకారం అందించడమే లక్ష్యంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు టి-వర్క్స్ మధ్య ఈ మేరకు అవగాహన ఒప్పందం కుదిరిందని సిఎంసి కమిషనర్ తెలియజేశారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న పలు సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై జరిగిందని, వినూత్న స్ట్రీట్ ఫర్నిచర్, ప్రజలకు అనుకూలమైన పబ్లిక్ యూరినల్స్ గుంతల మరమ్మతులు, రహదారుల నిర్వహణ, దోమలు మరియు వెక్టర్ నియంత్రణ, పారిశుధ్యం మరియు ఇతర క్షేత్రస్థాయి మున్సిపల్ అవసరాలపట్ల సమర్థవంతంగా ముందుకు సాగడానికి ఒక మంచి అవకాశం లభించినట్టు అయిందన్నారు. వాటర్ హయాసింత్ నిర్వహణ, ఎత్తైన భవనాల్లో అగ్నిప్రమాదాల నియంత్రణ, రీసైకిల్ చేయగల పదార్థాలు, ద్రవ వ్యర్థాల శుద్ధి వంటి అంశాలకు సంబంధించిన సాంకేతిక పరిష్కారాలను కూడా ఈ సందర్భంగా సీఎం సి కమిషనర్ పరిశీలించారు. పట్టణంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు ఆచరణాత్మక పరిష్కారాన్ని రూపొందించి, దానికి ప్రోటోటైప్ అభివృద్ధి చేసి, క్షేత్రస్థాయిలో పరీక్షించి, సమర్థవంతంగా పనిచేసే దిశగా తమ పరస్పర సహకారం, సమన్వయం ఉండబోతుందని కమిషనర్ సృజన భరోసాను వ్యక్తం చేశారు. సాంకేతికత, ఆవిష్కరణలు మరియు ప్రోటోటైపింగ్‌ను వినియోగించి మున్సిపల్ సేవలను మరింత సమర్థవంతంగా అందించడం, క్షేత్రస్థాయి పనితీరును మెరుగుపరచడం, పట్టణ సమస్యలకు వేగవంతమైన మరియు విస్తరించగల పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో తమ మధ్య కుదిరిన అవగాహన సత్ఫలితాలనుస్తుందనలో ఎలాంటి సందేహం లేదని కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## భూ సమస్యల పరిష్కారం కోసం గత ప్రభుత్వాల నుంచే పోరాడుతున్నా

### ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



**శంషాబాద్,సెప్టెంబర్29(జనంసాక్షి) :** శంషాబాద్ మండలంలోని బహదూర్‌గూడ, గాన్‌మియాగూడ, కోత్వాల్‌గూడ తదితర ప్రాంతాల్లోని భూ సమస్యలను గత ప్రభుత్వాల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లానని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ తనపై చేసిన ఆరోపణలు అవాస్తవమని, 22 డిసెంబర్ 2022న అప్పా జంక్షన్‌లో జరిగిన బహిరంగ సభలోనే కేసీఆర్, కేటీఆర్ దృష్టికి భూ సమస్యలను తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. 2017 నుంచి అసెంబ్లీలోనూ, 2020, 2022, 2023లో అప్పటి ప్రభుత్వ పెద్దలు, అధికారులకు వినతిపత్రాలు అందజేశానని తెలిపారు. మాజీ సీఎస్ సోమేష్‌కుమార్, కలెక్టర్, ఆర్డీఓ తదితర అధికారులను కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ భూ సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తున్నానని, అవసరమైతే అసెంబ్లీ పోడియం ముందు ధర్నాకు కూడా వెనుకాడనని స్పష్టం చేశారు. ప్రజల ఆస్తులు, హక్కుల పరిరక్షణ కోసం తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో శంషాబాద్ మండలం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చిలకమర్రి మహేందర్ ముదిరాజ్, శంషాబాద్ మండల ఫోరం అధ్యక్షుడు కె. కోటేశ్వర్ గౌడ్, నాయకులు చంద్రారెడ్డి, గణేష్ గుప్తా, వెంకటేష్ గౌడ్ నీరటి రాజు, సిద్ధేశ్వర్ గౌడ్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఖో-ఖోలో శామీర్‌పేట్ జోన్ హవా

### 70వ మేడ్చల్ జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ క్రీడల్లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం



**శామీర్‌పేట్, సెప్టెంబర్ 29(జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా స్థాయి 70వ ఖో-ఖో ఎస్ జి ఎఫ్ క్రీడోత్సవాల్లో శామీర్ పేట్ జోన్ అద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది. వివిధ విభాగాల్లో మూడు ప్రథమ స్థానాలు, ఒక ద్వితీయ స్థానాన్ని సాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను సొంతం చేసుకుంది. అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్ గడి మలక్ పేట్ లోని సీఎంఆర్ పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి హాజరై క్రీడ లను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక ఉల్లాసాన్ని, మానసిక దృఢత్వాన్ని అందిస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం నూతన క్రీడా పాలసీని తీసుకువచ్చి క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తోందని కొనియాడారు. అనంతరం జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో మరింతగా రాణించేందుకు తన వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. క్రీడాకారులకు అవసర మైన ప్రోత్సాహం, సహకారం అందిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడలను చదువుతో సమానంగా ప్రాధాన్యతగా తీసుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.శామీర్ పేట్ జోనల్ సెక్రెటరీ గుర్రం సత్తిరెడ్డి మాట్లాడుతూ..గత రెండు దశాబ్దాలుగా ఖో-ఖో క్రీడలో శామీర్ పేట్ జోన్ అగ్రస్థానంలో కొనసాగుతోందని, ఇక్కడి నుంచి రూపుదిద్దుకున్న క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు.అండర్-17 బాలుర విభాగంలో శామీర్ పేట్ జోన్ ప్రథమ స్థానంలో నిలవగా ఘట్కేసర్ జోన్ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. అండర్-17 బాలికల విభాగంలో శామీర్ పేట్ జోన్ ప్రథమ స్థానాన్ని, కుత్బుల్లాపూర్ జోన్ ద్వితీయ స్థానాన్ని పొందాయి. అదేవిధంగా అండర్-14 బాలుర విభాగంలో శామీర్ పేట్ జోన్ ప్రథమ స్థానం సాధించగా, కుత్బుల్లాపూర్ జోన్ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇక అండర్-14 బాలికల విభాగంలో కుత్బుల్లాపూర్ జోన్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, శామీర్ పేట్ జోన్ ద్వితీయ స్థానం సాధించింది. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ మండలాధికారి కమలాకర్,మున్సిపల్ కౌన్సిలర్ కాంటెస్టెడ్ శ్రీనివాస్ రెడ్డి, సీఎంఆర్ పాఠశాలల డైరెక్టర్ స్నితిజ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ అరుణ జ్యోతి, శామీర్ పేట్ జోన్ సెక్రెటరీ గుర్రం సత్తిరెడ్డి, వివిధ జోన్ల కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో వేసిన బోర్లకు బిల్లులు లేపిన సర్పంచ్

- ఇంటి అనుమతికి గూగుల్ పే నుండి 26వేల రూపాయల లావాదేవీలు
- నగదు తీసుకుంటే ఏసీబీకి చిక్కుతానేమోనని.. గూగుల్ పే
- గ్రామ సర్పంచ్, పంచాయతి కార్యదర్శి అవినీతి బాగోతం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి) రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదర్ గూడ మండలంలోని పిర్జాపూర్ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ కొమ్ము ఎర్ర నర్సింలు కార్యదర్శి బి.అర్జున్ కుమార్ ల, అవినితి బట్టబయలైంది గ్రామ సర్పంచ్ దాతలు వేసిన బోర్లకు బిల్లులు లేపితే పంచాయతీ కార్యదర్శి అర్జున్ కుమార్ ఓ ఇంటి నిర్మాణం కోసం ఏకంగా26 వేల రూపాయలు గూగుల్ పే ద్వారా అనుమానం రాకుండా చౌదర్ గూడా ఎంపీడీవో కార్యాలయంలో పనిచేసే ఆపరేటర్ వడ్డెగారి వెంకటయ్యకు 26వేల రూపాయలు గూగుల్ పే చేశారు గ్రామ సర్పంచ్, పంచాయతి కార్యదర్శి ఇద్దరు కలిసి,8నెలల నుంచి గ్రామంలో ప్రభుత్వం నుండి వచ్చే నిధులను దుర్వినియోగం చేశారు 8వ వార్డు మంగ్యానాయక్ తండాలో త్రాగునీటి సౌకర్యార్థం కొరకు గత రెండు సంవత్సరాల క్రితం 2024లో దాతల సహకారంతో రెండు మంచినీటి బోర్లను డ్రిల్ చేశారు అందులో పంపు మోటార్లను ప్రభుత్వం నుంచి ఎన్నికల ముందు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఎస్డిఎఫ్ గ్రాంట్ నుంచి పంపు మోటార్లను స్థానిక ఎమ్మెల్యే ద్వారా మంజూరు కాబడింది, ప్రస్తుతం రెండు బోర్లు పుష్కలంగా నీరు అందిస్తున్నాయి దానికి ప్రస్తుత సర్పంచ్ కొమ్ము నర్సింలు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.అర్జున్ కుమార్ లు కలిసి గ్రామపంచాయతీ సభ్యులకు గానీ, గ్రామ ప్రజలకు గాని,ఎలాంటి చర్చలకు తావు ఇవ్వకుండా దొంగతనంగా దాతలు వేయించిన బోరుపై గ్రామపంచాయతీ నిధుల నుండి 94927/- రూపాయలను సర్పంచ్ తన సొంత మేనల్లుడైన బాలరాజు అకౌంట్ కు డ్రా చేశారు ఇది ఇలా ఉంటే గ్రామంలోని దేవాలయం దగ్గర ఎన్నికల సందర్భంగా దాతల సహకారంతో, మరియు దేవాలయం డబ్బులతో వేసిన బోరు బిల్లులు కూడా గ్రామ పంచాయతీ నిధుల నుండి డ్రా,చేశారు,గ్రామపంచాయతిలో పాలక వర్గం ఏర్పడిన నాటినుండి డ్రింకింగ్ వాటర్ మరియు శానిటైజేషన్, ట్రాక్టర్,డీజిల్, బిల్లుల పేరుతో ఇష్టానుసారంగా బిల్లులు డ్రా చేశారు వాటికి గ్రామ పంచాయితీ సభ్యులకు





పాలకవర్గానికి ఉప సర్పంచ్ కు కూడా ఎలాంటి సమాచారం లేకుండానే డ్రా చేశారు. గ్రామ పంచాయతీ 8వ వార్డులో ఉన్న ఓబోరు మోటర్ ను చూయించి దొంగ బిల్లు రికార్డు చేసుకొని 94927/- రూపాయలు తేదీ 15.07.2026 నాడు ఇతర ఫోటోలు జోడించి పంచాయతీ నిధులనుండి బిల్లులు డ్రా,చేశారు. తేదీ 05.02.2026 నాడు శానిటైజేషన్ వాటర్ సప్లై మరియు శానిటైజేషన్ డ్రింకింగ్ వాటర్, శానిటైజేషన్ ట్రాక్టర్ బిల్లు పేరుతో గ్రామానికి సంబంధంలేని పాత తేదీలో ఉన్న పంపు మోటర్ ఫోటోలు చూపెట్టి ఒకే రోజు 170635/- రూపాయలను గ్రామపంచాయతీ నిధులనుండి డ్రా చేశారు ఈ విషయంపై అడిగితే స్పెషల్ ఆఫీసర్ పాలనలో మోటర్లు కాలిపోయి ఉండే అనే సమాధానం ఇస్తున్నారు. తేదీ 30.05.2026 నాడు పిడబ్ల్యూఎస్ మెయింటెనెన్స్ కొరకై మిషన్ భగీరథ ట్యాంక్ టెస్టింగ్ కిట్స్ అని 28850/- రూపాయలను గ్రామపంచాయతీ నిధుల నుండి డ్రా చేశారు తేదీ 13.03.2026 నాడు 41700/-రూపాయలను గ్రామపంచాయతీ వీధిదీపాల కొరకు వినియోగించారు దీనితో పాటు పారిశుద్ధ కార్మికుల బిల్లులు డ్రా చేశారు. తేదీ 07.05.2026 నాడు 46350/-రూపాయలను ట్రాక్టర్ డీజిల్ మరియు పారిశుద్ధం పేరుతో బిల్లులు డ్రా చేశారు ఇలా ట్రాక్టర్ బిల్లులు, పారిశుధ్యం పేరుమీద మళ్లీ మళ్లీ బిల్లులు లేపారు వాటికి తేదీలు 07.05.2026 మరియు 30.05.2026 ఇలా ఒకే నెలలో రెండుసార్లు ట్రాక్టర్ డీజిల్ మెయింటెనెన్స్ పేరుతో గ్రామపంచాయతీలో ఉన్న నిధుల నుండి వారి సొంత అవసరాలకు కోసం బిల్లులు డ్రా చేశారు అదేవిధంగా తేదీ 27.06.2026 నాడు 24020/- రూపాయలను ట్రాక్టర్ మరియు ట్రాలీ మైంటైనెన్స్, డిజిల్ బిల్లుల పేరుతో డ్రా చేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి కేవలం సర్పంచ్ కె వత్తాసు పలుకుతూ ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన ఇష్టరీతిన గ్రామంలో జరిగే ఏకార్యక్రమాలకు కూడా ఆహ్వానం ఇవ్వకుండ ప్రభుత్వం



నిర్వహించే అధికారిక కార్యక్రమాలకు కూడా ప్రోటోకాల్ పాటించకుండా ఉల్లంగిస్తూ గ్రామపంచాయతీ మీటింగ్ లకు,గాని,గ్రామసభ సమావేశాలకు గాని సమాచారం ఇవ్వకుండ గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలకు జీపీ బిల్డింగ్ భూమి పూజలకు మహిళా సమాఖ్య బిల్డింగ్ కార్యక్రమాలకు ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఆహ్వానం లేకుండానే కార్యక్రమాలు జరిపిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీలో నూతన ఇంటి నిర్మాణాలు కోసం వేల రూపాయలు అవినీతికి పాల్పడుతున్నారు గ్రామపంచాయతీ కార్యదర్శి అర్జున్ కుమార్ గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కుల కోసం వివాహ సర్టిఫికెట్లకై లంచాలు, మరణ ధ్రువీకరణ పత్రాలకై కూడా లంచాలు అడుగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ సర్పంచ్ ఎర్రకొమ్ము నరసింహులు పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తు కుల భేదలు సృష్టిస్తూ వర్గాలను ప్రోత్సహిస్తూ గొడవలు సృష్టించే విధంగా ప్రయత్నిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు విటన్నిటిపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని గ్రామ సర్పంచ్, పంచాయతి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేశారు.

# దసరాకు సామాజిక భద్రత పెన్షన్

**అధికారుల కసరత్తు.. క్షేత్రస్థాయిలో విచారణ అర్హుల గుర్తింపు**

**ఒంటరి మహిళలు వితంతువులకు పెద్దపీట**

**ఆదరణ నోచుకోని వారికి ప్రాధాన్యత**

**జిల్లాలో 16 వేలకు పైబడి చేయూ దరఖాస్తులు**

వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29 (జనం సాక్షి): రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగకు సామాజిక భద్రత చేయూత పెన్షన్ ను అర్హులందరికీ అందించడానికి కసరత్తు ప్రారంభించింది. కొత్త పెన్షన్ మంజూరులో అత్యంత ఆదరణకు నోచుకోని వర్గాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చే సూచన కనిపిస్తుంది. అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హత కలిగిన ఒంటరి మహిళలు వితంతువులకు మొదట ప్రాధాన్యత కింద పెన్షన్ మంజూరు చేసి వారికి చేయూతనివ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. అలాంటి వారికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా పట్టణ గ్రామీణ ప్రాంతాల నుంచి దరఖాస్తు చేసిన వివరాలను సేకరించి అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ సాగిస్తున్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేలా అధికారులు చర్యలు తీసుకొని దరఖాస్తుల్లో వడబోత కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా వికారాబాద్ జిల్లా నుంచి 16328 దరఖాస్తులపై వివిధ గ్రామాల్లో అధికారులు విచారణ చేపట్టారు. అర్హుల ఎంపికలో పారదర్శకత క్షేత్రస్థాయి విచారణ ఉండాలని ప్రభుత్వం ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు ప్రతి దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి విచారణ జరుపుతున్నారు. దరఖాస్తుదారుని లొకేషన్ తీసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో విచారణ పగడ్బందీగా జరిగిన అర్హుల ఎంపికలో తిరకాసులేకుండా ఎంపిక ఉంటే బాగుంటుందని చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన ఎన్నికల హామీ లో భాగంగా సామాజిక భద్రత చేయూత పెన్షన్ కోసం ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఆరు గ్యారంటీల పథకం లబ్దిదారుల ఎంపికలో రాజకీయ ప్రాధాన్యత ముడిపడి ఉన్నందున చేయూత పెన్షన్ లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం ఉంటుందేమోనని అర్హులైన వారికి పెన్షన్ అందుతుందో లేదోనని సర్వత్ర చర్చ జరుగుతుంది. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో లబ్దిదారుల ఎంపికపై రాజకీయ జోక్యాన్ని గుర్తు చేసుకొని అదే ప్రభావం చేయూత పెన్షన్ మంజూరులో ఉంటే ఇక సామాజిక భద్రత ఎక్కడ ఉంటుందని దరఖాస్తుదారులు చర్చించుకుంటున్నారు. చేయూత పెన్షన్లు లో వయోవృద్ధులకు మొదటి ప్రాధాన్యత వితంతువులకు రెండో ప్రాధాన్యత ఆదరణ నోచుకోని వారికి మూడో ప్రాధాన్య ఇచ్చి మిగతా వారికి ప్రభుత్వం వారి బతుకుదెరువుకు భరోసా కల్పించవలసిన అవసరం ఉందని చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నవారు కోరుతున్నారు. సామాజిక భద్రత సున్నితమైన విషయమైనందున అధికారులు ఆ దిశగా అడుగులు వేసి రాజకీయ ప్రమేయానికి తావివ్వకుండా అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి వారికి సామాజిక భద్రత భరోసా కల్పిస్తారని ఆశిద్దాం.



# రాజకీయాల కోసం దేవుళ్లను లాగడం సరికాదు

**కొందుర్గు మండల బీజేపీ అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి**



కొందుర్గు,జనంసాక్షి: హిందూ సమాజం అత్యంత పవిత్రంగా ఆరాధించే శ్రీరాముడు, పరమశివుడిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం తీవ్రంగా బాధాకరమని కొందుర్గు మండల బీజేపీ అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి మండిపడ్డారు. దేవుళ్ల మధ్య పేదలు ధనికులు, ఉత్తరాది దక్షిణాది అంటూ విభజన తెచ్చేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటంపై ఆయన తీవ్ర ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ.. హరిహరులు ఒక్కటేనని, భక్తికి ప్రాంతం, కులం, ఆర్థిక స్థాయి అనే భేదాలు ఉండవని స్పష్టం చేశారు. తెలంగాణలోనే ప్రసిద్ధి గాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి క్షేత్రాన్ని దక్షిణ కాశీగా, భద్రాచలం క్షేత్రాన్ని దక్షిణ అయోధ్యగా కోట్లాది మంది భక్తులు పూజిస్తారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవుళ్లను లాగి, భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే ప్రయత్నం చేయడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. రాజకీయాల్లో దేవుళ్లను వాడుకునే బదులు, ప్రజా సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. శ్రీరాముడు, పరమశివుడు కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవాలని, వారి మధ్య విభజన సృష్టించేలా మాట్లాడటం హిందూ సమాజ మనోభావాలను తీవ్రంగా గాయపరచడమేనని అన్నారు. "రాజకీయాల కోసం హరిహరులను కూడా విడదీయాలనుకోవడం ఏ సంస్కృతి? హరిహరులను విభజించే హక్కు మీకు ఎవరిచ్చారు?" అని ముఖ్యమంత్రిని ఆయన నిలదీశారు. తన వ్యాఖ్యల ద్వారా హిందూ సమాజ మనోభావాలను దెబ్బతీసినందుకు గానూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని లక్ష్మీకాంతరెడ్డి డిమాండ్ చేశారు.



## ప్రమాద బాధితుడు నిజాం పటేల్‌కు రూ.60వేల సిఎంఆర్‌ఎఫ్

### చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

**తాండూరు సెప్టెంబర్ 29(జనంసాక్షి) :** పాత తాండూరులోని నిజాం షాహిద్ దర్గా ప్రాంతానికి చెందిన మహమ్మద్ నిజాం పటేల్ ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్‌లోని ఏబీఎస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనకు 82 కుట్లు వేసి వైద్యం అందించారు.బాధిత కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి చొరవ తీసుకున్నారు. ఆయన సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.60 ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా బాధితుడు మహమ్మద్ నిజాం పటేల్‌కు సిఎంఆర్ ఎఫ్ చెక్కును డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎజాజ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో వరల్డ్ హార్ట్ డే సందర్భంగా వైద్యుల అవగాహన ర్యాలీ




**తాండూరు సెప్టెంబర్ 29(జనంసాక్షి) :** వరల్డ్ హార్ట్ డే సందర్భంగా తాండూరు పట్టణంలో ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని శివాజీ చౌక్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన వీధుల మీదుగా సాగింది. ఈ సందర్భంగా వైద్యులు గుండె ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గుండె జబ్బుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలిలో గుండె జబ్బులు చిన్న వయసులోనే వస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం సరైన వ్యాయామం లేకపోవడం, జంక్ ఫుడ్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం. ప్రతి ఒక్కరూ రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం, వాకింగ్, యోగా చేయాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. పొగాకు, మద్యపానానికి దూరంగా ఉండాలి. గుండెలో ఏదైనా అసౌకర్యం కలిగితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

## కుట్టు శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి బాట



**అల్వాల్, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):** వెంకటాపురంలో 90 రోజులపాటు నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణను పూర్తి చేసిన 36 మంది మహిళలకు సోమవారం ధ్రువపత్రాలు అందజేశారు. శిక్షణ ద్వారా కుట్టు నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి పొందేలా మహిళలను ప్రోత్సహించారు. మహాబోధి విద్యానికేతన్ ట్రస్ట్, సామాజిక ఆశయ సాధన సేవా సంఘం, అంబేద్కర్ విద్యా నికేతన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహాబోధి విద్యానికేతన్ కార్యదర్శి, కరస్పాండెంట్, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ డా. వెన్నెల, సామాజిక ఆశయ సాధన సంఘం అధ్యక్షుడు గంగారం, మహాబోధి విద్యాలయం ప్రిన్సిపాల్ అన్నే పామెలా పాల్గొని మహిళలకు ధ్రువపత్రాలు అందజేశారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలు ఈ అవకాశాన్ని కల్పించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, రెండో విడత ఉచిత కుట్టు శిక్షణ ఇప్పటికే ప్రారంభమైందని, ఆసక్తి ఉన్న మహిళలకు ప్రవేశాలు కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

**జనంసాక్షి కథనానికి స్పందన**

# జుంటుపల్లి ప్రాజెక్టుకు రూ.5.71 కోట్ల నిధులు

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో మరమ్మతులకు నిధుల మంజూరు

### ప్రాజెక్టు భద్రతకు భరోసా.. ఆయకట్టు రైతులకు ఊరట

**యాలాల, సెప్టెంబర్ 29 (జనంసాక్షి) :** యాలాల మండలంలోని జుంటుపల్లి ప్రాజెక్టు మరమ్మతులు, ప్రాజెక్టు భద్రతపై జనం సాక్షి దినపత్రికలో సెప్టెంబర్ 10 న ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. ప్రాజెక్టు మరమ్మతు పనుల కోసం రూ.5.71 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధుల మంజూరులో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించారు. ప్రాజెక్టు సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, నిధుల మంజూరుకు కృషి చేసినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. జుంటుపల్లి ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీటి పరంగా ఎంతో ప్రాధాన్యత కలిగినది. ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టాల్సిన పరిస్థితి, నిర్మాణంలోని కొన్ని కీలక ప్రాంతాల పటిష్టత అవసరం వంటి అంశాలను జనం సాక్షి తన కథనం ద్వారా వెలుగులోకి తీసుకువచ్చింది. ప్రాజెక్టు భద్రత విషయంలో ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని కూడా కథనం ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. ఈ నేపథ్యంలో రూ.5.71 కోట్ల నిధులు మంజూరు కావడం ప్రాజెక్టు మరమ్మతులకు కీలక ముందడుగుగా మారింది. నిధులతో అవసరమైన మరమ్మతులు, రక్షణ పనులు చేపట్టి ప్రాజెక్టును మరింత పటిష్టం చేయడంతో పాటు, భవిష్యత్‌లో రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. నిధులు మంజూరు కావడంతో ఇక పనుల ప్రారంభం, నాణ్యత, పూర్తిస్థాయి పర్యవేక్షణపై దృష్టి సారించాల్సి ఉంది. ప్రాజెక్టు పరిస్థితిని సాంకేతికంగా పరిశీలించి, అవసరమైన అన్ని మరమ్మతులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. మంజూరైన నిధులు సకాలంలో వినియోగించి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేస్తే ప్రాజెక్టుకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. జుంటుపల్లి ప్రాజెక్టు మరమ్మతులకు రూ.5.71 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు ప్రత్యేక చొరవ చూపిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి గ్రామ సర్పంచ్ వాణిశ్రీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రాజెక్టు మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయించడం పట్ల గ్రామ ప్రజలు, రైతుల తరపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.


జనంసాక్షి హైదరాబాద్ - రంగారెడ్డి
ప్రమాదం అంచున జుంటుపల్లి

# అర్హత లేకున్నా వైద్యం!

### ఎస్ఎస్‌సీ చదువుతోనే క్లినిక్ నిర్వహణ

### ఎస్ఓటీ దాడిలో నకిలీ వైద్యుడు పట్టివేత..

### మందులు, పరికరాలు స్వాధీనం



**బోడుప్పల్-జనంసాక్షి :** వైద్య విద్య, అర్హతలు లేకుండానే క్లినిక్ నిర్వహిస్తూ రోగులకు చికిత్స అందిస్తున్న వ్యక్తిని ఎస్ఓటీ ఉప్పల్ జోన్ బృందం పట్టుకుంది. మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బొల్లిగూడెం శ్రీ సాయి ఎస్వై నగర్‌లో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహా క్లినిక్‌పై మంగళవారం దాడి నిర్వహించింది. ఈ సందర్భంగా ఎస్ఎస్‌సీ వరకు మాత్రమే చదువుకున్న బోడ శ్యామ్ సుందర్ వైద్యుడిగా చెలామణి అవుతూ ప్రథమ చికిత్స అందిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

**క్లినిక్‌లో భారీగా మందులు, పరికరాలు**

తనిఖీల్లో ప్రిస్క్రిప్షన్ పుస్తకం, బీపీ యంత్రం, స్టెతస్కోప్, ఇన్‌ఫ్రారెడ్ థర్మామీటర్, డైక్లోఫెనాక్ సోడియం ఇంజెక్షన్లు 12, వివిధ రకాల మాత్రలు, క్యాప్సూల్స్, సిరంజీలు తదితర వైద్య సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 13 రకాల వైద్య పరికరాలు, మందులు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనపై తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు.

# బీసీ శ్మశాన వాటికల సమగ్ర అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు చేయాలి

### బీసీ ఆత్మగౌరవ దీక్షలో వక్తల డిమాండ్

### ఆత్మగౌరవ దీక్షలో పాల్గొన్న 16 కుల సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు



**తాండూర్, సెప్టెంబర్ 29(జనంసాక్షి) :** తాండూర్ పట్టణంలోని బీసీ శ్మశాన వాటికల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే రూ.5 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని బీసీ సంఘం తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్‌కుమార్ కందుకూరి డిమాండ్ చేశారు. బీసీ శ్మశాన వాటికల సమస్యలు ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్నాయని, తాత్కాలిక పనులతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని అన్నారు. అన్ని శ్మశాన వాటికలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి సమగ్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ డిమాండ్‌తో బీసీ సంఘం ఆధ్వర్యంలో, తన నాయకత్వంలో తాండూర్ అంబేద్కర్ కుడలి వద్ద బీసీ ఆత్మగౌరవ దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్, మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజుగౌడ్ మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా తాండూర్‌లో శ్మశాన వాటికల అభివృద్ధి కోసం ధర్నా, దీక్ష చేయాల్సిన పరిస్థితి రావడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా ప్రభుత్వాలు స్పందించి బీసీ శ్మశాన వాటికల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలంతా ఒక్కతాటిపైకి వచ్చి ఐక్యంగా ముందుకు సాగుతున్నారని, "రాబోయేది బీసీల రాజ్యమే అని అన్నారు. రిటైర్డ్ అదనపు ఎస్పీ మధుసూదన్ రావు మాట్లాడుతూ, బీసీ శ్మశాన వాటికల అభివృద్ధి కోసం తన వంతుగా ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. బీసీల ఆత్మగౌరవం కోసం అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. శ్మశాన వాటికల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు తన మద్దతు కొనసాగుతుందని తెలిపారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు యు. రమేశ్ కుమార్ మాట్లాడుతూ, బీసీ సంఘాలు తమ హక్కుల కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా, ఎంత కఠినమైన కార్యాచరణ ప్రకటించినా వారికి పూర్తి మద్దతు, సంఘీభావం ఉంటుందని అన్నారు. బీసీ సంఘాలు చేస్తున్న పోరాటానికి అండగా నిలుస్తామని, వారు చేస్తున్న డిమాండ్లు నెరవేరే వరకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ షకుర్, మున్సిపల్ కౌన్సిలర్ మరియు ఫ్లోర్ లీడర్ దీప నర్సింలు, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, రజక సమాజం అధ్యక్షులు కృష్ణ, వడ్డెర సమాజం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, యాదవ సమాజం ప్రతినిధులు జి. మల్లేశం, నాయి బ్రాహ్మణ సమాజం ప్రతినిధి పరమేష్, రాజ్‌పుత్ సమాజం సభ్యులు, మత్స్యకార సంఘం సభ్యులు అంజిలప్ప జంగం, ముదిరాజ్ సంఘం ప్రతినిధి ఎస్పీ రవి, బోయ వాల్మీకి సమాజ సభ్యులు, కురువ సమాజం ప్రతినిధులు మరాటి నరసింహులు, పూజారి పండు, విశ్వకర్మ సమాజ సభ్యులు, ఆరెకటిక సమాజ సభ్యులు సురేష్, దత్తు, వీరశైవ సమాజ సభ్యులు కోటం సిద్ధిలింగం, లింగదల్లి రవి, మున్నూరు కాపు సమాజ సభ్యులు, సాగర, భవ్ సాగర, జాంఢ్ర సమాజ ప్రతినిధులు, బీసీ సంఘం నాయకులు రాము ముదిరాజ్, మంతటి రాజు, బసవరాజ్, పండు గౌడ్, హరి ప్రసాద్, టైలర్ రమేష్, దుబాయ్ వెంకట్, అనిల్ నాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 16 కుల సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు ఆత్మగౌరవ దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# మంచి చూసి ఓర్వలేక నాపై బురదజల్లే ప్రయత్నం

- ఇక ఎవరైనా ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే తస్మాత్ జాగ్రత్త
- వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో రూ.2 వేల కోట్లతో 2239 పనులు
- పార్టీలో సీనియర్, జూనియర్ అందరికి పదవులు ఇస్తున్నాం
- మీడియా సమావేశంలో ఆర్బివోఎల్ సిఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 29 (జనంసాక్షి)** పార్టీలకు అతీతంగా తాండూరు అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆర్బివోఎల్ సిఈవో, తాండూరు కాంగ్రెస్ నాయకుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాండూరులోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ పబ్బం గడిపేందుకు కొందరు వ్యక్తులు కావాలని తమపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారాని పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో నాపై కొందరు వ్యక్తులు కక్షపూరితంగా మాట్లాడిన సహనంతో ఉంటూ వారి విజ్ఞతకే వదిలేశాను అన్నారు. నా మంచితనాన్ని చేతగానితనంగా భావించి కొందరు వ్యక్తిగతంగా దూషించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇక మీదట ఎవరైనా నా పేరు తీసుకుని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. నా ఇంటిని ఒక క్యాంపు కార్యాలయమని, షాడో ఎమ్మెల్యే అని, అక్రమ భూదందలని, ఇసుక ఎర్రమట్టి వ్యాపారం చెస్తున్నామని మాట్లాడడం పద్ధతి కాదన్నారు. భద్రేశ్వర దేవాలయం, పోట్ల మహారాజ్ దేవాలయ నిర్మాణాల్లో అక్రమాలు చేశారని ఆరోపిస్తున్న వ్యక్తులకు సవాల్ చేస్తున్నా... నిజంగా నేను ఎక్కడన్నా అక్రమం చేస్తే నిరూపించండి..? దానికి మీరు ఏం చేయమంటే అందుకు సిద్ధమని సవాల్ చేశారు. చేతిలో మైక్ ఉందని, ముందు ప్రజలు కనిపిస్తున్నారని లేనిపోని ఆరోపణలు చేస్తూ విమర్శిస్తే ఇక మాటలతో కాదు చేతలతో బుద్ధి చెప్పడం జరుగుతుందన్నారు. తాండూరు ప్రాంతంలో 35 సంవత్సరాలుగా వ్యాపారం చేస్తూ ఇక్కడి ప్రాంత ప్రజల సమస్యలు తెలుసుకున్నామని పేర్కొన్నారు. పరిగి ప్రాంతం నాకు జన్మనిస్తే తాండూరు ప్రాంతం నాకు జీవితాన్ని అందించిందన్నారు. ఇంతటి మహోన్నతమైన తాండూరును ఎన్నటికీ మరువనని నా ప్రాణం ఉన్నంతవరకు తాండూరు ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఆర్బివోఎల్ ఫ్యాక్టరీ ద్వారా స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. తాండూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాల అభివృద్ధికి ఫ్యాక్టరీ ద్వారా ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. రక్షణ దళాలకు విరాళం ఇచ్చినట్టు గుర్తు చేశారు. ప్రత్యక్షంగా పరోక్షంగా ఫ్యాక్టరీ పై స్థానికంగా 2000 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని గుర్తు చేశారు. కొందరు వ్యక్తులు కావాలని



రాజకీయం చేస్తూ తమపై బురద చల్లడం అవివేకమని అన్నారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో తాండూర్ నియోజకవర్గంలో రూ.2 వేల కోట్లతో 2239 పనులు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్, జూనియర్ అందరికి పదవులు ఇస్తున్నామని అన్నారు. కష్టపడ్డ వారిని తాము ఎప్పటికీ గుర్తుంచుకుంటామని పేర్కొన్నారు. అవకాశం వస్తే జిల్లా పరిషత్ చైర్మన్ కు జిల్లాలో ఎక్కడి నుంచైనా బరిలో ఉంటానని పేర్కొన్నారు. దేవుడు ఆశీర్వదిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి కూడా సిద్ధమని అన్నారు.

# దేవుళ్లపై రాజకీయాలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

## క్రిమినల్ కేసు నమోదు చేయాలని బీజేపీ డిమాండ్

**ఉప్పల్, సెప్టెంబర్ 29 (జనం సాక్షి):** హిందూ దేవుళ్లను రాజకీయాలకు ఉపయోగిస్తూ, హిందూ సమాజంలో విభజనలు సృష్టించే విధంగా వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. బీజేపీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు మర్నేని ఫణింద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, బీజేవైఎం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్నేని ఫణింద్ర మాట్లాడుతూ.. న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "శివుడు పేదల దేవుడు, రాముడు ధనికుల దేవుడు" అంటూ వ్యాఖ్యలు చేయడంతో పాటు ఉత్తర--దక్షిణ ప్రాంతాలను ఆర్య--ద్రావిడ విభజనతో ముడిపెట్టి మాట్లాడటంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హిందూ సమాజం ఆరాధించే దేవుళ్లను పేద--ధనిక వర్గాలుగా విభజిస్తూ మాట్లాడటం సరికాదన్నారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, బీజేవైఎం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్ మాట్లాడుతూ.. శ్రీరాముడు, పరమశివుడు హిందూ సమాజం మొత్తం ఆరాధించే దైవాలని అన్నారు. వారిని పేద--ధనిక అనే వర్గాలుగా విభజిస్తూ వ్యాఖ్యానించడం హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా ఉందని పేర్కొన్నారు. హిందూ ధర్మాన్ని, హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నామ



శ్రవణ్, బీజేవైఎం ఉప్పల్ అధ్యక్షుడు ఆడెపు రమేష్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు విద్యాసాగర్, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు అభిషేక్, బీజేపీ సీనియర్ నాయకుడు గడ్డం సాయికిరణ్, బీజేవైఎం నాయకులు ఆకుల రిషికేష్, అభిరాం రెడ్డి, సాయి వెంకట్ ముదిరాజ్, మనోహర్, రాహుల్, రాజు, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులు అందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తాం

### లచ్చ నాయక్ కాడ సర్పంచ్ చౌహాన్ లక్ష్మీరాజు



**మోమిన్ పేట సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :** గ్రామంలో రేషన్ కార్డు లేని లబ్ధిదారులందరినీ గుర్తించి స్మార్ట్ రేషన్ కార్డులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటారని లచ్చా నాయక్ తండ గ్రామ సర్పంచ్ చౌహాన్ లక్ష్మి రాజు పేర్కొన్నారు, మంగళవారం మండల పరిధిలోని లచ్చా నాయక్ తాండ గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# నేడు మోమిన్ పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం



**మోమిన్ పేట సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :** నేడు మోమిన్ పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు, పిఎసిఎస్ చైర్మన్ ఎన్ నరోత్తం రెడ్డి, తెలిపారు, సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు సహకార సంఘ కార్యాలయం ,లో జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ సమావేశానికి పాలకమండలి సభ్యులతో ,పాటు సహకార సంఘ పరిధిలోని ,రైతులు ఖాతాదారులు, అధికారులు ,సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం ,చేయాలని ఆయన సూచించారు,

# హిందూ దేవుళ్లను రాజకీయాల్లోకి లాగడం బాధాకరం

### దోమ బిజెపి మాజీ అధ్యక్షులు శేరి రాంరెడ్డి



**పరిగి సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :** హిందూ సమాజం అత్యంత పవిత్రంగా ఆరాధించే శ్రీరాముడు, పరమశివుడిని రాజకీయ ప్రయోజనాల కోసం పేదలు-ధనికులు, ఉత్తరాది-దక్షిణాది అంటూ విభజించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా బాధాకరమని బిజెపి దోమ మాజీ అధ్యక్షులు శేరి రామ్ రెడ్డి మండిపడ్డారు. హరిహరులు అంతా ఒక్కటే.. భక్తికి ప్రాంతం, కులం, ఆర్థిక స్థాయి అనే భేదాలు లేవని ఆయన అన్నారు. రాజకీయాల్లోకి దేవుళ్లను లాగి, భక్తుల విశ్వాసాలను విభజించే ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు. హిందూ సమాజం ఆరాధించే దేవతలను రాజకీయాలకు ఉపయోగించుకునే బదులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. శ్రీరాముడు, పరమశివుడు కోట్లాది హిందువుల ఆరాధ్య దైవాలని, వారి మధ్య విభజన సృష్టించే వ్యాఖ్యలు చేయడం హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. తన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. "రాజకీయాల కోసం హరిహరులను కూడా విడదీయాలనుకోవడం ఏ సంస్కృతి? హరిహరులను విభజించే హక్కు మీకు ఎవరిచ్చారు?" అని ఆయన ప్రశ్నించారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట (జనం సాక్షి) :** సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మండల ప్రత్యేక అధికారి రమాదేవి అధ్యక్షతన మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో గ్రామాలలోని సమస్యలను ఆయా గ్రామాల సర్పంచులు ఎమ్మెల్యే సమక్షంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. విద్యుత్ సమస్యలను మండల విద్యుత్ శాఖ అధికారులు పరిష్కరించడం లేదని సర్పంచులు ఆరోపించారు. షాద్‌నగర్ నుండి మండల కేంద్రంతో పాటు కొత్తపేటకు నడుస్తున్న ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు. చేసిన అభివృద్ధి పనులకు బిల్లులో రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాని ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుకూలంగా ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఏఈ ఈశ్వర్ ను ఆదేశించారు. మండలానికి ఎక్కువ సంఖ్యలో ఆర్టీసీ బస్సులను నడపాలని డిపో మేనేజర్ కి ఫోన్ చేసి తెలిపారు. సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు అధికారులు బిల్లులు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. సర్పంచులు గ్రామాలలో ఉన్న వనరులను వినియోగించుకొని అభివృద్ధి పనులను చేసుకునే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క పంచాయితీ రాజ్ చట్టంలో సవరణలు చేయడం జరిగింద న్నారు. పేదల సొంతింటి కల సాకారం అయ్యేందుకు పెద్ద మొత్తంలో ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దన్నారు. సర్పంచులు, ఉప సర్పంచులు పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి , తహసిల్దార్ రాజేందర్ రెడ్డి, కొత్తపేట సింగిల్ విండో చైర్మన్ యెన్నం శ్రీధర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు యారం భాస్కర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, మండల మహిళా అధ్యక్షురాలు గుండె రాణి, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు గూడ వీరేష్, సర్పంచులు పట్లూరి హైమావతి జగదీశ్వర్, లంకాల సురేష్ రెడ్డి, బిస కవితా కరుణాకర్ రెడ్డి, సి. భాస్కర్ గౌడ్, బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్, కాట్రావత్ చప్లి భాస్కర్ నాయక్, కొట్టం నరేందర్ రెడ్డి , ఎదిరే నాగేశ్వర్, వి. సుజాత హనుమంతు నాయక్, బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి, మామిడిపల్లి భాస్కర్, బుడ్డోల్ల రాజు, నేనావత్ భారతి, పల్లెమోని సువర్ణ నర్సింహా, బర్కం యాదయ్య, దిద్దెల సులోచన శ్రీను, వేణు చారి, సోప్పరి ధనలక్ష్మి, రమేష్ యాదవ్, వెంకట్, తౌరియా నాయక్, సింగిల్ విండో వైస్ చైర్మన్ రంగు శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్, సాయిలు, సింగిల్ విండో డైరెక్టర్లు రావుల పెంటయ్య, బండెల రాజేందర్ రెడ్డి, నాయకులు వై. గిరి యాదవ్ , వై. శ్రీనివాస్ యాదవ్, కోడూరు రాములు, గుండె గళ్ళ అంజయ్య, ఇబ్రహీం, కిషన్ నాయక్, అమెర్, పర్వతాలు, నాగిళ్ల భాస్కర్ , హరీశ్వర్ రెడ్డి, శ్రీనాథ్, కద్దాల శ్రీధర్, జంగయ్య, ప్రకాష్ చారి, మధు, నర్సింహా, ముత్యాలు పాల్గొన్నారు.






## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**బొంరాస్ పేట, సెప్టెంబర్ 29 (జనం సాక్షి):** ఇటీవల వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాయిలయ్యను మంగళవారం గ్రామ సర్పంచ్ అనిత నర్సింలు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించి మరెన్నో ఉన్నతమైన అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బసంత్ రెడ్డి,ఉప సర్పంచ్ బాల్ రాజ్, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు లావణ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రూ.2.01 లక్షలకు గణేష్ లడ్డూ వేలం



**బోడుప్పల్-జనంసాక్షి :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సాయినగర్ కాలనీలో గోల్డెన్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం ఉత్సాహంగా సాగింది. ఈ వేలంలో దర్గా సుధాకర్ రెడ్డి (మున్నీ) రూ.2,01,000లకు లడ్డూను సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్ మహారాజ్ ఆశీస్సులు సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గడ్డం రామ్ రెడ్డి, బండి సతీష్ గౌడ్, చింతల నర్సింహ రెడ్డి, కవిడ కుమార్, చిరంజీవి రెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కిపాయత్ ఎండికి పద్మశ్రీ రత్న సన్మాన్ అవార్డు



**రాజేంద్రనగర్,సెప్టెంబర్29(జనంసాక్షి) :** మానవ హక్కుల పరిరక్షణ, ఉచిత న్యాయ సేవల రంగంలో విశేష సేవలు అందిస్తున్న వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కిపాయత్ ఎండికి న్యూఢిల్లీలో పద్మశ్రీ రత్న సన్మాన్ అవార్డు అందజేశారు. భారత సైన్యానికి చెందిన జనరల్స్ జగన్నారాయణ్ జీ, మధుర్ గోయల్ జీ, పోలీస్ సూపరింటెండెంట్ సందీప్ స్వాగంత్ అవార్డును ప్రదానం చేశారు. అనంతరం ఆయనను కమిషన్ బ్రాండ్ అంబాసిడర్‌గా, ఢిల్లీ లీగల్ సెల్ అథారిటీ పారా లీగల్ వాలంటీర్‌గా నియమించారు. మానవ హక్కుల పరిరక్షణకు మరింత కట్టుబడి పనిచేస్తానని డాక్టర్ కిపాయత్ ఎండి తెలిపారు.

## కేటీఆర్‌ని కలిసి గణపురం శాంతి కుమార్



**నవాబుపేట్ సెప్టెంబర్ 29 (జనంసాక్షి) :** నవాబుపేట్ బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్ మంగళవారం తెలంగాణ భవన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ బిసి కమిషనర్ సభ్యులు శుభప్రద్ పటేల్ కలిసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిసిన నవాబుపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్ పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అదేవిధంగా రానున్న పట్టభద్రుల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలుపుకై కృషి చేయాలనితెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగించాలని రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ కోసం కష్టపడ్డ వారికి భవిష్యత్తులో ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంఎంసీ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రజా సమస్యల పరిష్కారానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, కాలనీల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన తదితర సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలను సవివరంగా వివరించిన ఎమ్మెల్యే, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే ప్రస్తావించిన సమస్యలపై స్పందించిన ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని అర్హమైన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యకు పరిష్కారం లభించే వరకు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతామని అన్నారు.

## రోడ్డు వెడల్పులు తగ్గించాలని అధికారులకు బాధితుల వినతి



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 29 ( జనం సాక్షి):** మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం నుండి బురాన్ పూర్ ఎక్స్ రోడ్డు వరకు బొంరాస్ పేట మండల కేంద్రంలో చేపట్టనున్న నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఇండ్లు, వ్యాపార సముదాయాలు కోల్పోతున్న బాధితులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ చాంద్ పాషా, ఎంపీడీవో కార్యాలయంలో సూపర్డెంట్ వెంకన్ గౌడ్, మండల పంచాయతీ అధికారి రవి నాయక్,స్థానిక పంచాయతీ కార్యదర్శి, సర్పంచి వీరేశలింగంకు వినతిపత్రం అందజేశారు.రహదారి మధ్యభాగం నుండి ఇరువైపులా 30 అడుగుల చొప్పున మొత్తం 60 అడుగుల వెడల్పుతో రహదారిని ఏర్పాటు చేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదని వినతి పత్రంలో తెలిపారు.ఇరువైపులా 60 అడుగుల పరిధిలో రోడ్డు,డ్రైనేజీ, ఫుట్ పాత్ ,డివైడరు ఏర్పాటు చేయాలని కోరారు. వ్యాపార సంఘం అధ్యక్షులు కృష్ణ, ఉపాధ్యక్షులు యాదయ్య ,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద డ్వాక్రా మహిళలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి



**చేవెళ్ల, సెప్టెంబర్ 29 (జనంసాక్షి)** యెంకేపల్లి గ్రామ పరిధిలో ఇళ్లులేని నిరుపేద డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిలో స్థలాలు కేటాయించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బొమ్మిడి మహిపాల్‌రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవికి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో పలువురు డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు సొంత ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేకపోవడంతో కుటుంబాలతో కలిసి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారి సమస్యను పరిష్కరించేందుకు యెంకేపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 45లో ఉన్న ప్రభుత్వ భూమిని అధికారులు పరిశీలించి, అర్హులైన నిరుపేద మహిళలను గుర్తించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన మహిళలకు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాలను కేటాయించేలా తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. పేద మహిళలకు నివాస స్థలం కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు శాశ్వత నివాస భద్రత లభించడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. విజ్ఞప్తి చేశారు. పేద మహిళలకు నివాస స్థలం కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు శాశ్వత నివాస భద్రత లభించడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.

## 'వరల్డ్ హార్ట్ డే' సందర్భంగా 5,000 మంది విద్యార్థులకు 'స్టార్ హాస్పిటల్స్' సిపిఆర్ శిక్షణ



**మొయినాబాద్, సెప్టెంబర్29 (జనంసాక్షి) :** ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా 'స్టార్ హాస్పిటల్స్ జనతా హృదయాలయ ఫౌండేషన్' మరియు 'కార్డియోలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ చాప్టర్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లోని మొయినాబాద్‌లో ఉన్న శ్రీ స్వామినారాయణ గురుకుల్‌లో భారీ ఉచిత సీపీఆర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌బివిఆర్‌ఆర్ తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ డిజిపి అండ్ డైరెక్టర్, తెలంగాణ ట్రైనింగ్ డిజిపి ఇన్‌ఛార్జ్ అభిలాష బిష్త్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్టార్ హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎం. హనుమంతరెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 5,000 మంది విద్యార్థులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులకు సిపిఆర్ (కార్డియోపల్మనరీ రిసిసిటేషన్) పై ప్రత్యక్ష ప్రాక్టికల్ శిక్షణ అందించారు. గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో సామాన్య ప్రజలు సైతం ప్రాణాలను కాపాడే తొలి రక్షకులుగా మారేలా సమాజాన్ని సన్నద్ధం చేయడం మరియు ప్రజారోగ్యంపై అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఈ సందర్భంగా పద్మశ్రీ డాక్టర్ గోపీచంద్ మన్నం స్టార్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ.. ప్రాణాలను కాపాడటం అనేది కేవలం ఆసుపత్రి నాలుగు గోడలకే పరిమితం కాదని స్టార్ హార్ట్ ఇన్స్టిట్యూట్ ఎల్లప్పుడూ నమ్ముతుంది. గుండెపోటు వంటి అత్యవసర సమయంలో ప్రతి నిమిషం ఎంతో విలువైనది. సరైన సమయంలో అందించే సిపిఆర్ ప్రాణాలను నిలపడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తుంది. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా 5,000 మంది విద్యార్థులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులకు శిక్షణ ఇవ్వడం అనేది అత్యవసర సమయాల్లో ధైర్యంగా స్పందించే సిపిఆర్-సిద్ధ సమాజాన్ని నిర్మించే దిశగా వేసిన ఒక అర్థవంతమైన అడుగు అని స్టార్ హాస్పిటల్స్ 18 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంటున్న వేళ, నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, ప్రాణాలను కాపాడే నైపుణ్యాలతో వారిని సాధికారులను చేయడానికి మేము కట్టుబడి ఉన్నామని ఈ కార్యక్రమం నిరూపిస్తుందని తెలిపారు. సురక్షితమైన, ఆరోగ్యకరమైన మరియు గుండె ఆరోగ్యంపై అవగాహన ఉన్న సమాజాన్ని నిర్మించడం మనందరి ఉమ్మడి బాధ్యత అని అన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు ఓటు నమోదు చేసుకోవాలి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29 జనం సాక్షి :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ త్వరలో ఎన్నికల నేపథ్యంలో అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎన్‌రోల్‌మెంట్ ఫారం--18ను స్వయంగా నింపి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ,హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి సంబంధించిన రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలనుకునే అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ 06-11-2026లోపు తప్పనిసరిగా ఫామ్ 18 ద్వారా తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితా ప్రతి ఎన్నికకు ముందు కొత్తగా (డినోవో) రూపొందించబడుతుందని, గతంలో గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదై ఉన్నవారు సైతం ప్రస్తుత ఎన్నిక కోసం తాజాగా ఫామ్ -18 సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే, సాధారణ అసెంబ్లీ ఓటరు జాబితాలో పేరు ఉండటం మాత్రమే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కుకు సరిపోదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు కోసం ప్రత్యేకంగా ఫామ్-18 ద్వారా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు తమ అసెంబ్లీ ఈపిఐ సి /ఓటరు వివరాలను ఫామ్ -18లో నమోదు చేసుకోవచ్చని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు కోసం ప్రత్యేకంగా మరో ఈపిఐసి నంబర్ అవసరం లేదని తెలిపారు. తాను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకున్నాను మరి మీరు కూడా మీ ఓటును నమోదు చేసుకున్నారా? అని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గ్రాడ్యుయేట్లకు పిలుపునిచ్చారు.

## భారత్‌నగర్‌లో పోషణ మాసం కార్యక్రమం

### పిల్లల పోషణలో తండ్రుల భాగస్వామ్యంపై అవగాహన



**అల్వాల్, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):** పిల్లలకు పోషకాహారం అందించడంలో తండ్రులు, కుటుంబంలోని పురుషులు సైతం చురుగ్గా భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో భారత్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. సీడీపీఓ డి. స్వాతి, సూపర్‌వైజర్ సుధాకీర్తి సూచనల మేరకు అంగన్‌వాడీ సిబ్బంది కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ప్రాధాన్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. రోజువారీ ఆహారంలో పోషక విలువలు కలిగిన పదార్థాలను చేర్చుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్య సంరక్షణ బాధ్యత తల్లులకే పరిమితం కాకుండా తండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు కూడా భాగస్వాములు కావాలని వివరించారు. ఈ సందర్భంగా తండ్రులు, పురుషులతో పోషక విలువలు అధికంగా ఉన్న వివిధ వంటకాలను స్వయంగా తయారు చేయించారు. అనంతరం వాటి ప్రయోజనాలు, పిల్లల ఎదుగుదలలో పోషకాహారం ప్రాధాన్యతను వివరించారు. కుటుంబ స్థాయిలో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.



## దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు

### అడ్డుకోవడాన్ని నిరసిస్తూ రాస్తారోకో

**కోట్‌పల్లి, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించిన ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల తీరును నిరసిస్తూ ఆందోళనకారులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ.. హిందువుల మధ్య విభజనకు దారితీసేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. రాముడిని పూజించేవారు, శివుడిని పూజించేవారు అంటూ హిందువులలో విభజన భావాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం సరికాదన్నారు. ఈ వ్యాఖ్యలకు నిరసనగా రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మలను దహనం చేసిన సందర్భాల్లో పోలీసులు వారికి సహకరించిన ఘటనలు ఉన్నాయని వారు ఆరోపించారు. ఇప్పుడు తమ నిరసన కార్యక్రమాన్ని అడ్డుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకోవడాన్ని నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ఆందోళనకారులను సముదాయించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు

## ముఖ్యమంత్రిని కఠినంగా శిక్షించాలని ధర్నా



**కుతుబుల్లాపూర్ సెప్టెంబర్ 29 జనం సాక్షి :** ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్లపై రాజకీయంగా మాట్లాడడాన్ని నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో షాపూర్ నగర్ చౌరస్తాలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయంలో రాజకీయంగానే ఎదుర్కోవాలి కానీ ఈశాన్య రాష్ట్రాలకి దేవుడు రాముడు,దక్షిణాది రాష్ట్రాల దేవుడు శివుడు అనడం పై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసిన చేశారు. హిందూ ధర్మాన్ని కించపరిచే విధంగా మాట్లాడితే హిందూ సమాజం ఊరికోదని హెచ్చరిక. నిరసన తెలుపుతున్న బీజేపీ కార్యకర్తలని అరెస్ట్ చేసి జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## ఉద్యమకారుల దీక్షలు 13వ రోజుకు



**అల్వాల్, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అల్వాల్ సర్కిల్ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 13వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆంజనేయులు, శ్యామ్‌కుమార్, సాయిరెడ్డి, గిరి, నారాయణరెడ్డి, మల్లేష్ దీక్షలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అల్వాల్ ఉద్యమకారులు 1,136 రోజులపాటు దీక్షలు నిర్వహించిన చరిత్ర ఉందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా అమలు చేయాలని కోరారు. దీక్షకు పటోళ్ల సురేందర్‌రెడ్డి, పుట్నాల కృష్ణ, దయాకర్, ముత్యాలు, అనంతుల సంతోష్, శేరుపల్లి మల్లేష్, సంగమేశ్వర్, రమేష్, మురళి, నగేష్ తదితరులు సంఘీభావం తెలిపారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ

**శామీర్ పేట, సెప్టెంబర్ 29 (జనం సాక్షి ):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్న దానం చేపట్టగా శామీర్ పేట గ్రామానికి చెందిన ఆర్ కే గార్మెంట్స్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, అలాగే డి జీ వెంకటేష్ గౌడ్ - దుర్గా దంపతులు, దేశం మురళి గౌడ్- నాగలక్ష్మి దంపతులు, యాస్కి పాండర్ గౌడ్ - జయ శ్రీ దంపతులు, వారి కుటుంబ సభ్యులు అన్నదానానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులుగా నియమితులైన సీనియర్ న్యాయవాది ఎం. డి. హుస్సేన్ మంగళవారం మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది. **కుత్బుల్లాపూర్, జనంసాక్షి**

## మౌలిక సదుపాయాల క్షేత్రసాయి సమీక్షలో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29 జనంసాక్షి :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన ఐఏఎస్ కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఐఏఎస్ తో కలిసి కీలకమైన మంగళవారం పౌర మౌలిక సదుపాయాల పనులను సమీక్షించడానికి గాజులరామారం సర్కిల్-57 లో మంగళవారం ఉదయం క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు. ప్రధానంగా నమూనా స్మశానవాటిక । కళావతి నగర్,షాపూర్ నగర్ వార్డు (291) ప్రతిపాదిత గ్యాలరీ, టాయిలెట్ కాంప్లెక్స్, పరిపాలనా భవనం, నడక మార్గాలు అంతిమ కార్యాలు నిర్వహించే ప్రాంగణంతో సహా ప్రతిపాదిత నమూనా స్మశానవాటికను తనిఖీ చేశారు.గాజులరామారం సర్కిల్ కార్యాలయం ప్రతిపాదిత కొత్త సర్కిల్ కార్యాలయ భవనం ప్రణాళికను సమీక్షించి, పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు.

గాజులరామారం క్రీడా సముదాయం

ఈ సముదాయాన్ని వీలైనంత త్వరగా కార్యాచరణలోకి తీసుకురావాలని, స్విమ్మింగ్, స్కేటింగ్ వంటి అదనపు సౌకర్యాలను కల్పించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ప్రతిపాదిత పనులను ముందుకు తీసుకెళ్లాలని, క్షేత్రస్థాయిలో సకాలంలో తదుపరి చర్యలు తీసుకునేలా చూడాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ .వెంకట్ రాములు ఈఈ గోవర్ధన్ గౌడ్ , డిప్యూటీ ఈ ఈ (ఎస్ డబ్ల్యూ ఎం) నిఖిల్ రెడ్డి , ఏ సి పి సుమిత్ర , డిప్యూటీ ఈఈ( ఇంజనీరింగ్) మహదేవ్ అనురాగ్ యుబిడి మేనేజర్ విజయరాణి ,సంబంధిత అధికారులు సర్కిల్ సిబ్బంది హాజరు పాల్గొన్నారు.

# తాండూరులో బీఆర్ఎస్ దూకుడు

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీపై కార్యాచరణకు శ్రీకారం

**తాండూరు సెప్టెంబర్ 29(జనంసాక్షి) :** తాండూర్ పట్టణంలోని బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కార్యాచరణను వేగవంతం చేస్తూ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ శ్రీశైల్ రెడ్డి పంజుగుల హాజరై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, ప్రజాప్రతినిధులందరికీ శుభాభినందనలు తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు ప్రక్రియ మొదలైందని, మంచి స్పందన వస్తోందని చెప్పారు.గతంలో సురభి వాణిదేవి గెలుపులో తాండూరు నియోజకవర్గం కీలక పాత్ర పోషించిందని గుర్తుచేసిన ఆయన ఆ సమయంలో చేసిన పనిని హరీశ్ రావు స్వయంగా అభినందించిన విషయాన్ని ప్రస్తావించారు. అదే జోష్‌తో, అదే ప్లాన్‌తో ఈసారి మరింత బలంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఇప్పటి నుంచి ఫోకస్ అంతా ఓటర్ ఎన్రోల్మెంట్‌పైనే ఉండాలన్నారు. నవంబర్ 6 వరకు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని గ్రామాలు, పట్టణాల్లో క్యాంపులు పెట్టి అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్‌ను ఓటర్‌గా నమోదు చేయాలని సూచించారు. క్యాంప్ కార్యాలయంలో కూడా సౌకర్యం ఉందని, ఎవరైనా ఆన్లైన్ చేయలేకపోతే ఇక్కడే నమోదు పూర్తి చేయొచ్చని తెలిపారు. గత ఎన్నికల్లో తాండూరులో సుమారు 6 వేల ఓట్లు మాత్రమే ఉన్నాయని, ఈసారి ఆ



సంఖ్యను గట్టిగా పెంచాలన్నారు. పక్క నియోజకవర్గాల కంటే తాండూరు ముందుండేలా కృషి చేయాలని నాయకులకు సూచించారు.సర్ కార్యక్రమంపై స్పందిస్తూ... వేల సంఖ్యలో నోటీసులు వెళ్లాయని, స్పందించని ఓటర్లను వెంట తీసుకెళ్లి అధికారుల దగ్గర వారి ఓటు హక్కు కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రజల్లో, ముఖ్యంగా యువతలో ప్రభుత్వంపై అసంతృప్తి ఉందని, దాన్ని మనకు అనుకూలంగా మలుచుకోవాలని అన్నారు. క్యాండిడేట్ ఎవరివైనా సరే... తాండూరులో భారీ మెజారిటీ ఇవ్వడం లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ కార్యకర్తలు పోరాట స్ఫూర్తితో ముందుంటారని, ఎలాంటి బెదిరింపులకు లొంగరని అన్నారు. ఇది సాధారణ ఎన్నిక కాదని, కీలక పోరాటమని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ సీరియస్‌గా పనిచేస్తే విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అన్ని మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ 30 అడుగుల మేర ఉండేలా అధికారులు చొరవ చూపాలి

### చిన్న వ్యాపారుల జీవనోపాధిపై ప్రభావం పడొద్దు

### రోడ్డు విస్తరణ ఎంత? అధికారులు స్పష్టతనివ్వా

### మండల బిజెపి అధ్యక్షులు ఉప్పరి జగదీశ్వర్ సాగర్

**బొంరాస్ పేట, సెప్టెంబర్ 29 ( జనం సాక్షి):** మండల కేంద్రంలో చేపట్టనున్న రోడ్డు విస్తరణ ఎంత మేరకు చేపడుతున్నారో అధికారులు స్పష్టతనివ్వాల్సిన అవసరం ఉందని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఉప్పరి జగదీశ్వర్ సాగర్ అన్నారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారులు బ్యాంకు నుండి రుణాలు తీసుకొని వచ్చి వ్యాపారాలు కొనసాగిస్తున్నారని వారి జీవనోపాధిపై ప్రభావం పడకుండా అధికారులు ఇరువైపులా 30 అడుగుల మేర రోడ్డు విస్తరణ చేపట్టాలని,అంతకు తక్కువగా నిర్మించాలనుకుంటే బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 30 అడుగుల రోడ్డు విస్తరణ సాధ్యం కాని పక్షంలో పట్టణం పక్క నుండి రైతులకు వ్యాపారస్తులకు ఇబ్బందులు కలగకుండా బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణం ద్వారా పట్టణంలో ట్రాఫిక్



సమస్య తగ్గడంతో పాటు చిరు వ్యాపారస్తులపై పడే ప్రభావాన్ని తగ్గించొచ్చన్నారు.

**విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి**

మండల కేంద్రం నుండి నిత్యం పరిగి తదితర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని మండల అధ్యక్షులు ఉప్పరి జగదీశ్వర్ సాగర్ అన్నారు. రోడ్డు సౌకర్యం ఉన్న మారుమూల గిరిజన ప్రాంతాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో కాలినడకలతో విద్యార్థులు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఎప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి కోస్గి నుండి తుంకిమెట్ల మీదుగా వాయ లోతుకుంట తండా గడిసింగాపూర్ ,పరిగి వరకు బస్సు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు నాగురావు, నర్సింలు, జనార్ధన్, సతీష్, శ్రీనివాస్, అనిల్ నాయక్, వెంకటయ్య, చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**ఎల్బీనగర్ సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :** హిందూ దేవతలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కించపరిచే వ్యాఖ్యలను నిరసిస్తూ బైరామల్‌గూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో జెడ్పీ రోడ్డు ఆర్ఎస్ఎస్ జంక్షన్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. హిందూ సమాజాన్ని విభజించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని, సీఎం తన వ్యాఖ్యలపై హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీలు అమర్‌నాథ్‌రెడ్డి, గౌని వెంకటేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు కంది శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఓబీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బూరం ప్రకాష్, మహేందర్‌రెడ్డి, సెక్రటరీ గోవర్ధన్‌యాదవ్, యువమోర్చా అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, నవనీత్, లక్ష్మీకాంత్‌రెడ్డి, అనిల్‌కుమార్‌గౌడ్, మోహన్‌రెడ్డి, పాపారెడ్డి, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ని అడ్డంకులు ఎదురైన ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యం

### సమస్య తలెత్తకుండా రెండు బోర్లు వేయించిన గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్

**మోమిన్ పేట సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :** ఎన్ని అడ్డంకులు ఎదురైనా గ్రామ ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా భావించి గ్రామంలో రెండు బోర్లు వేయించి త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని దుర్గం చెరువు గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ పేర్కొన్నారు, మంగళవారం మోమిన్ పేట మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నే శంకర్ యాదవ్ ల సహకారంతో రెండు బోర్లు వేయించి గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకే కంకణం కట్టుకుందామని ఆమె అన్నారు, ప్రస్తుతం గ్రామంలో వాడ వాడల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పిఏసిఎస్ డైరెక్టర్ గౌండ్ల సత్యనారాయణ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్, రమేష్, గ్రామ ఉప సర్పంచ్ లాల్ మొహమ్మద్, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మొక్కను నాటి అమ్మకు అంకితం

## పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమం



**కోట్‌పల్లి సెప్టెంబర్ 29(జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణతో పాటు మాతృత్వం పట్ల గౌరవాన్ని చాటుతూ కోట్‌పల్లి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాలకు చెందిన 285 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కను తమ తల్లులకు అంకితం చేస్తూ పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కల ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, సుస్థిర అభివృద్ధి అంశాలపై అవగాహన కల్పించారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటిని నిరంతరం సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన, పచ్చని వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. మండల విద్యాధికారి చంద్రప్ప మాట్లాడుతూ..... ప్రతి విద్యార్థి మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. తల్లికి అంకితం చేసిన మొక్కను ప్రేమతో పెంచడం ద్వారా ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందించుకోవచ్చన్నారు. పాఠశాల ఆవరణను పచ్చదనంతో నింపేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమం ద్వారా మాతృత్వానికి గౌరవం ఇవ్వడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.



## ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును సందర్శించిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**శంకర్ పల్లి, సెప్టెంబర్ 29 (జనం సాక్షి) :** మహాలింగాపురం రెవెన్యూ పరిధిలో ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టు ప్రాంతాన్ని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మంగళవారం బిజెపి నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిస్థితి,సాగునీటి అవసరాలు, స్థానిక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన పరిశీలించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ..గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు.ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యాన్ని రాజకీయ కారణాలతో పక్కన పెట్టారని ఆరోపించారు. ప్రాంత రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ తెలిపారు. ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం,మండల బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

# దూసుకుపోతున్న మహిళా మహారాణులు

మహిళ అంటే ఒక వ్యక్తి కాదు, ఒక కుటుంబానికి ఆత్మ, సమాజానికి పునాది, భవిష్యత్తు తరాలకు మార్గదర్శి. నాడు వంటింటికే పరిమితమైందని భావించిన మహిళ నేడు అంతరిక్షంలోకి అడుగుపెడుతోంది. ఒకప్పుడు ఇంటి గడప దాటడమే కష్టంగా ఉన్న పరిస్థితి, ఆడపిల్లకు చదువా అనే పరిస్థితుల నుంచి, నేడు ఆకాశమే హద్దుగా అంతరిక్షం నుంచి పరిశోధనశాలల వరకు, వ్యవసాయం నుంచి పారిశ్రామిక రంగం వరకు, విద్య నుంచి క్రీడల వరకు ప్రతి రంగంలోనూ తనదైన ముద్ర వేస్తోంది. కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకుంటూనే, తన కలలను సాకారం చేసుకుంటూ, సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తోంది. కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకుంటూనే తన కలలను సాకారం చేసుకుంటూ, సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఒక బిడ్డకు తొలి పలుకులు నేర్పేది తల్లి. తొలి అడుగులు వేయించేది తల్లి. మంచి,చెడుల మధ్య తేడాను తెలియజేసి, జీవితానికి అవసరమైన విలువలను నేర్పేది కూడా తల్లే. అందుకే మహిళను తొలి గురువుగా అభివర్ణిస్తారు. కుటుంబంలోనే కాదు. సమాజ నిర్మాణంలోనూ మహిళ పాత్ర ఎంతో కీలకమైనది. మహిళ భాగస్వామ్యం లేకుండా కుటుంబం సంపూర్ణం కాదు, మహిళల సమాన భాగస్వామ్యం లేకుండా సమాజ అభివృద్ధి కూడా సంపూర్ణం కాదు. ప్రేమ, సహనం, బాధ్యత, ఆత్మవిశ్వాసం, త్యాగం వంటి లక్షణాలతో కుటుంబాన్ని నడిపించే మహిళకు తనకంటూ ఆశయాలు, ఆలోచనలు, లక్ష్యాలు కూడా ఉంటాయి. వాటిని సాధించేందుకు అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తే ఆమె అద్భుతాలు సృష్టించగలదు. విద్యారంగంలో మహిళలు విశేషమైన పురోగతి సాధిస్తున్నారు. ఒకప్పుడు బాలికల విద్యకు ఎన్నో అడ్డంకులు ఉండేవి. నేడు ఉన్నత విద్యను అభ్యసిస్తూ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, అధ్యాపకులుగా ఎదుగుతున్నారు. విద్య కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసం, ఆలోచనా స్వేచ్ఛ, నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని కూడా అందిస్తుంది. విద్యావంతురాలైన మహిళ తన జీవితాన్నే కాదు, తన కుటుంబం మరియు తదుపరి తరాల భవిష్యత్తును కూడా ప్రభావితం చేయగలదు. క్రీడారంగంలో మహిళలు దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై పతకాలు సాధిస్తూ తమ ప్రతిభను ప్రపంచానికి చాటుతున్నారు. కఠినమైన సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో విజయాలను అందుకుంటున్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లోనూ మహిళల పాత్ర రోజురోజుకూ విస్తరిస్తోంది. ప్రజాప్రతినిధులుగా వార్డు మెంబెర్ స్థాయి నుంచి రాష్ట్రపతి స్థాయి వరకు మహిళలు ప్రజాసేవలో తమదైన ముద్ర వేస్తున్నారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తూ, పట్టణాలు, నగరాలు, రాష్ట్రాలు, దేశ అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం పెరుగుతుండటం సమాజ పురోగతికి దోహదపడుతోంది. సమాజ రక్షణలోనూ మహిళలు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎమ్మార్వో, ఎంఈఓ, జిల్లా కలెక్టర్లు, మెడికల్ ఆఫీసుర్లులు ఇలా ఎన్నో రంగాలలో సేవలు అందిస్తున్నారు. హోంగార్డు స్థాయి నుంచి ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ), డి ఐ జి స్థాయి వరకు పోలీసు వ్యవస్థలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, నేరాల నియంత్రణ వంటి బాధ్యతలను నిర్వహిస్తూ సమాజానికి రక్షణగా నిలుస్తున్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ, బాధ్యతాయుతంగా తమ సేవలను అందిస్తున్నారు. వైద్యరంగంలో మహిళలు వైద్యులుగా, నర్సులుగా, పరిశోధకులుగా, ఆరోగ్య ఆశాకార్యకర్తలుగా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లోనూ, క్లిష్టమైన వైద్య సేవల్లోనూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఎంతోమందికి ఆరోగ్య భరోసా కల్పిస్తున్నారు. క్రీడారంగంలో కఠోర సాధనతో విజయాలను సాధిస్తూ దేశ కీర్తిని ప్రపంచానికి చాటుతున్నారు. సాంకేతిక రంగంలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతూ, పరిశోధనల్లో ముందంజ వేస్తున్నారు. విద్యారంగంలోనూ మహిళలు అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్నారు. అంగన్వాడీ టీచర్‌గా చిన్నారులకు తొలి విద్యాబుద్ధులు నేర్పించే స్థాయి నుంచి పాఠశాల ఉపాధ్యాయులుగా, అధ్యాపకులుగా, ప్రొఫెసర్లుగా, విద్యాసంస్థల నిర్వాహకులుగా ఎదుగుతున్నారు. అంతేకాకుండా సొంతంగా విద్యాసంస్థలను, కళాశాలలను, విశ్వవిద్యాలయాలను స్థాపించే స్థాయికి చేరుకున్నారు. విద్యను కేవలం ఒక వృత్తిగా కాకుండా సమాజ మార్పుకు సాధనంగా భావిస్తూ, భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు విద్యావ్యాప్తికి కృషి చేస్తూ, ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో మహిళలు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఉన్నత పదవులను చేపడుతూ తమ సామర్థ్యాన్ని చాటుతున్నారు. వ్యాపారవేత్తలుగా ఎదుగుతూ సంస్థలను స్థాపించడమే కాకుండా, ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. సినిమా, పాత్రికేయం, వార్తా ప్రసారసాధనాలు, కళలు, కళారంగాలు, మోడలింగ్, వ్యవసాయం, పారిశ్రామిక రంగం,రక్షణ సైనిక రంగం, న్యాయరంగం, అంతరిక్ష పరిశోధనలు, సాంకేతిక ఆవిష్కరణలు, వైద్య పరిశోధనలు, ఇలా ప్రతి రంగంలోనూ మహిళల అడుగులు బలంగా వినిపిస్తున్నాయి. ఏ రంగాన్ని పరిశీలించినా మహిళల భాగస్వామ్యం స్పష్టంగా

# తప్పుడు పత్రాలతో భూ కబ్జా యత్నం

### ఏ1 గొనె సంతోష్ రెడ్డి, ఏ2 సయ్యద్ సయిదుద్దీన్ రిమాండ్

### ప్రధాన నిందితుల కోసం పోలీసుల గాలింపు చర్యలు

### భూకబ్జాలకు పడితే ఉపేక్షించేది లేదని కొత్తపెల్లి పోలీసుల హెచ్చరిక



**కరీంనగర్ (జనంసాక్షి) :** రేకుర్తి రెవెన్యూ శివారు సర్వే నెం.49లోని 599 చదరపు గజాల ఖాళీ స్థలాన్ని తప్పుడు దస్తావేజుల ద్వారా కాజేయడానికి ప్రయత్నించిన కేసులో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఫిర్యాదుదారు అనీస్ అహ్మద్ ఖాజీ తెలిపిన వివరాల ప్రకారం.. సర్వే నెం.49లో ప్లాట్ నెం.25, 44లకు సంబంధించిన మొత్తం 599 చదరపు గజాల స్థలాన్ని 1983, 1984 సంవత్సరాల్లో కొనుగోలు చేసి, అనంతరం తన భార్య పేరిట ఉన్న ఆస్తిని గిఫ్ట్ సెటిల్మెంట్ ద్వారా తన పేరిట మార్చుకున్నట్లు తెలిపారు. ఈ స్థలాన్ని కాజేయాలనే దురుద్దేశంతో కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాలు సృష్టించి, తన భూమి హద్దులను చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు బ్యాంకు కోట్లాది రూపాయలు రుణం పొందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై కొత్తపల్లి పోలీసులు విచారణ చేపట్టి క్రైమ్ నెం.566/2026 ద్వారా పలు సెక్షన్ల కింద గొనె సంతోష్ రెడ్డి, సయ్యద్ సయిదుద్దీన్, పడిగెల సంజన, జక్కుల మల్లేశం, సంతోష్ పై కేసు నమోదు చేశారు. కేసులో ఏ1



గోనె సంతోష్ రెడ్డి (ఏ1)



సయ్యద్ సయిదుద్దీన్ (ఏ2)

గోనె సంతోష్ రెడ్డి, ఏ2 సయ్యద్ సాయి దుద్దీన్లను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసుతో సంబంధం ఉన్న మరికొందరు ప్రధాన నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. భూమికి సంబంధించిన పత్రాలు, రిజిస్ట్రేషన్లు, బ్యాంకు రుణానికి సంబంధించిన అంశాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కేసు దర్యాప్తులో లభించే ఆధారాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. భూ కబ్జాలు, తప్పుడు దస్తావేజుల సృష్టి వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.



## చాదర్ పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం, మరో ఉపాధ్యాయుడిని నియమించండి

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేసిన సర్పంచ్

**తలకొండపల్లి సెప్టెంబర్ 29 (జనంసాక్షి) :** తలకొండపల్లి మండలం చాదర్ పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు,పాఠశాలకు మరో ఉపాధ్యాయుడిని నియమించాలని కోరుతూ..గ్రామ సర్పంచ్ మేరిగా భారతమ్మ గోపాల్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు.చాదర్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు రావడానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఉపాధ్యాయులు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఉదయం 9 గంటల లోపు,సాయంత్రం 3:30 నుండి 4 గంటల లోపు చౌదర్ పల్లి నుంచి వెల్జాల్ వెళ్లే విధంగా ఒక బస్సు నడపాలని కోరారు.అలాగే పాఠశాలలో ప్రస్తుతం ఒకే ఒక్క ఉపాధ్యాయుడు ఉండడం వల్ల విద్యార్థులకు విద్యాబోధన సరిగా జరగడం లేదని,అందువల్ల మరో ఉపాధ్యాయుడిని వెంటనే నియమించాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ..గ్రామానికి బస్సు ఏర్పాటు చేయడంతో పాటు ఉపాధ్యాయుడుని కూడా నియమించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ చాంప్లా నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,మాజీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి రఘురాములు,ఏఎంసీ డైరెక్టర్ అంజయ్య గుప్తా,ప్రధానోపాధ్యాయులు జంగయ్య,వార్డు సభ్యులు తూర్పు శివలక్ష్మి శ్రీను,సిఆర్పిలు మల్లేష్,మల్లయ్య,తదితరులు ఉన్నారు.

## జుట్టు తిరుపతి ముదిరాజ్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి సెప్టెంబర్ 29 (జనంసాక్షి) :** తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తలకొండపల్లి వాస్తవ్యులు జుట్టు తిరుపతి ముదిరాజ్ నివాసానికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి వెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జుట్టు తిరుపతి ముదిరాజ్ కుటుంబ సభ్యులను,ముఖ్యంగా వారి భార్య పద్మమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై స్టంట్ వేసుకున్న సందర్భంగా వారిని ఆప్యాయంగా పలకరించారు.యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.కుటుంబ సమస్యలు,ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు..అనంతరం స్థానిక సమస్యలు,మండలంలో పార్టీ బలోపేతంపై చర్చించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు,వారి కుటుంబాలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,మండల నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రిజిస్ట్రీతో ప్రభుత్వ పథకాల లబ్ధి

### రైతులందరూ త్వరగా నమోదు చేసుకోవాలి

### మండల వ్యవసాయశాఖ అధికారిణి వి.రేణుక చక్రవర్తిని



**తలకొండపల్లి సెప్టెంబర్29(జనంసాక్షి) :** రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు,సబ్సిడీలు,పంటల బీమా,ఎరువులు,విత్తనాలు,ఇతర వ్యవసాయ సేవలను పారదర్శకంగా అందించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు రిజిస్ట్రీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయని మండల వ్యవసాయశాఖ అధికారిణి వి.రేణుక చక్రవర్తిని తెలిపారు.తలకొండపల్లి మండలంలో ఇప్పటి వరకు 77 శాతం రైతు రిజిస్ట్రీ పూర్తయిందని,మిగిలిన రైతులు కూడా త్వరగా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.రైతుల భూముల వివరాలు,పంటల సమాచారాన్ని డిజిటల్ విధానంలో నమోదు చేయడం ద్వారా అర్హులైన రైతులకు పథకాల ప్రయోజనాలు నేరుగా అందుతాయని పేర్కొన్నారు.

**కావాల్సిన పత్రాలు :**

రైతులు తమ ఆధార్ కార్డు,ఆధార్ తో అనుసంధానమైన మొబైల్ నంబర్,పట్టాదారు పాస్ బుక్ తో సమీపంలోని గ్రామ వ్యవసాయ విస్తరణాధికారిని లేదా మీ సేవా కేంద్రాన్ని సంప్రదించి రైతు రిజిస్ట్రీలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

**రిజిస్ట్రీతో కలిగే లబ్ధి :** రైతు రిజిస్ట్రీలో నమోదు చేసుకోవడం వల్ల పంటల నమోదు,పంటల బీమా ప్రక్రియలు సులభతరం కానున్నాయని,ఎరువుల బుకింగ్ యాప్ లో భూముల వివరాల ప్రదర్శనకు రైతు రిజిస్ట్రీ ఐడి తప్పనిసరి అని తెలిపారు.అలాగే విత్తనాలు,ఎరువులు,ఇతర సబ్సిడీల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని,రైతుల భూములు,పంటలకు సంబంధించిన వివరాలు ఒకే డిజిటల్ వేదికపై అందుబాటులో ఉంటాయని వివరించారు.

# ఉపాధ్యాయులు కనిపించే దేవుడితో సమానం

- దేశ భవిష్యత్తు నిర్మాణం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది..
- మండల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**తలకొండపల్లి సెప్టెంబర్ 29 (జనంసాక్షి) :** ఉపాధ్యాయులు కనిపించే దేవుడితో సమానమని,విద్యార్థులకు నిత్య మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్ లో మంగళవారం మండల విద్యాధికారి ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై మండల ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో,మెమెంటోలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు.దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు.నేటి బాలలే రేపటి దేశ పౌరులని వారిని చక్కగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు.ఉపాధ్యాయులే కనిపించే దేవుళ్ళతో సమానం అని అన్నారు.ఉత్తమ ఉపాధ్యాయులను విద్యార్థులే గుర్తిస్తారని ప్రతి విద్యార్థిని సమానంగా చూసి విద్యాబోధన చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ బోధనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.కాలానుగుణంగా ఉపాధ్యాయులు తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని విద్యార్థులను అన్నిరంగాల్లో రాణించే విధంగా నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు.రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు నిర్మిస్తుంది అన్నారు. తలకొండపల్లికి కూత వేటు దూరంలోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్



నిర్మాణం జరుగుతుందని చెప్పారు.ఒక సంవత్సరంలోపు పాఠశాలను అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ పాఠశాలలో కుల మతాలకు అతీతంగా ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే వివరించారు.విద్యార్థులకు విద్యతోపాటు సంస్కారం,సంస్కృతిని నేర్పించే బాధ్యత కూడా ఉపాధ్యాయుల పైనే ఉందన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించి,వారు చెడు వ్యసనాలకు లోను కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చాంప్లా నాయక్,తాహసిల్దార్ రమేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి రఘురాములు,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి,మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు మిట్టపల్లి అంజయ్య,అజీమ్,వెంకట్ రెడ్డి,నాయకులు డేవిడ్,నరసింహ రెడ్డి,రమేష్, రవీందర్ యాదవ్,పోతుగంటి గణేష్,బొల్లా యాదగిరి, గోపాల్, రవీందర్ నాయక్,సురేష్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మరణించిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

### కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని హామీ

### ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**తలకొండపల్లి సెప్టెంబర్ 29(జనంసాక్షి) :** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూకం శేఖర్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఇట్టి విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం కార్యకర్త ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నూకం శేఖర్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.శేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ఈ దుఃఖ సమయంలో వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్త మరణం బాధాకరమని అన్నారు.బాధిత కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే



వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ అజీమ్,మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి రఘురాములు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,పార్టీ నాయకులు ఆవంచ నరసింహారెడ్డి,రవీందర్ యాదవ్,పోతుగంటి గణేష్,రాఘవేందర్ గౌడ్,రవీందర్ నాయక్,జుట్టు తిరుపతి,సురేష్,కార్యకర్తలు ఉన్నారు.